PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం
SATDAY
13.09.2025

కరీంనగర్ KARIMNAGAR
పేజీలు : 4 pages : 4
సంపుటి :1 || సంచిక :09 || ధర : 4.00

షష్టి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై

# సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబరు :**
గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# కవిత ఇంటికి తల్లి శోభ

**మేకార్తి దినపత్రిక**
**హైదరాబాద్, సెప్టెంబరు**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లారు. బుధవారం రాత్రి జరిగిన అల్లుడు అనిల్ పుట్టిన రోజు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభ కవితకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కొద్ది రోజులు నిదానంగా ఉండాలనిఅన్నీ సర్దుకుంటాయని చెప్పినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోశ్ అవినీతి అనకండలని.వారి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరకఅంటిందని పది రోజుల క్రితం కవిత చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. పర్యవసానంగా ఆమె పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. కల్వకుంట్ల కుటుంబంలో తీవ్ర విభేదాలు తలెత్తాయని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది. తదనంతరం కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో కవిత నివాసానికి ఆమె తల్లి వెళ్లడం ఆసక్తిని రేపింది.

5న మనవడి బర్త్‌డేకు అమ్మమ్మ దూర



ఈ నెల 5న జరిగిన కవిత కుమారుడి బర్త్ డే కార్యక్రమానికి శోభ హాజరుకాలేదని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. 'కవిత కుమారుడి బర్త్‌డే సందర్భంగా ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటారు. ఈ కార్యక్రమానికి శోభతో పాటు కుటుంబసభ్యులంతా హాజరవుతారు. అయితే ఈసారి అలా జరగలేదు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ ఈ నెల 2న కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో, తనకుమారుడి బర్త్‌డే కార్యక్రమానికి రావాలని కవిత ఆహ్వానించినా.. ఆమె తల్లి రాలేదు. అయితే, కొత్త బట్టలు, పూజా సామగ్రి పంపించారు' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే



**మేకార్తి దినపత్రిక , హైదరాబాద్, సెప్టెంబరు :**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ ఏమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్‌లో రేణు అగర్వాల్ హత్యను తీవ్రంగా ఖండించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సహస్ర హత్య, కేపీహెచ్‌బీలో వృద్ధ దంపతులను కట్టేసి బంగారు నగలు దోచుకెళ్లడం, తాజాగా రేణు అగర్వాల్ హత్య ఏం జరుగుతోంది. హోం శాఖను సీఎం దగ్గర ఉంచుకొని కూడా ఏం ప్రయోజనం అని ఆయన అడిగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ కూడా రేణు అగర్వాల్ కుటుంబ సభ్యులను పరామర్శించి, నిందితులను కఠినంగా శిక్షించేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నమ్మకంతో ఉపాధి ఇస్తే ఆ ఇంటి యజమానురాలిని డబ్బు కోసం చంపేయడం బాధేస్తుందన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రభుత్వం రాజీ పడదని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని బండి రమేష్ సూచించారు.

# అతి భారీ వర్షసూచన



**మేకార్తి దినపత్రిక , హైదరాబాద్, సెప్టెంబరు :**
తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. అలాగే ఆదివారం మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణలోని ఆదిలావాద్, మహమూబాబాద్, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ జిల్లాలకు అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. అదేవిధంగా శనివారం నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కిలీమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# పభుత్వ వైద్యానికి భయపడి

## పత్తిచేనులో దాకున్న గర్భిణీ



**మేకార్తి దినపత్రిక ఆదిలాబాద్:**
ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తుంటాయి. కోట్ల రూపాయలు వెచ్చించి నూతన భవనాలు, వైద్య సిబ్బంది, ఔషధాలు వంటివి సమకూర్చుతుంటాయి. ఇలా ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా ఇప్పటికీ కొంతమంది పూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రులను నమ్మడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అంటేనే ఒణికిపోతుంటారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. ప్రభుత్వ వైద్యం మీద ఉన్న తన అభిప్రాయాన్ని ఓ గర్భిణీ బాహాటంగా బయటపెట్టింది. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా దహిగూడలో జరిగింది. పసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేందుకు ఆదిలాబాద్ జిల్లా దహిగూడలోని ఓ ఆదివాసీ గర్భిణీ నిరాకరించింది. వైద్య సిబ్బంది రావడంతో భయంతో పత్తి చేనులో దాక్కుంది. ఆమెను ప్రసవం కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించేందుకు అంకోలి పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది దహిగూడ గ్రామానికి వెళ్లారు. అక్కడికి వెళ్లేసరికి గర్భిణీ ఇంట్లో లేదని కుటుంబసభ్యులు తెలిపారు. ఎక్కడికి వెళ్లిందో కుటుంబ సభ్యులకూ తెలియకపోవడంతో అందరూ గాలింపు చర్యలు చేపట్టారు. కానీ ఆమె జాడ ఇంటి చుట్టుపక్కల ఎక్కడా లభ్యం కాలేదు. వైద్యసిబ్బంది వస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న గర్భిణీ భయంతో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు సిబ్బంది తెలుసుకున్నారు. ఇంటి నుంచి వెళ్లి గ్రామ సమీపం లో ఉన్న పత్తిచేనులో తలదాచుకున్నట్లు చెప్పారు. వెంటనే పంటచేనులో కుటుంబ సభ్యులు, వైద్య సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు గంటసేపు వెతకగగా పత్తిచేనులో కుమారునితోపాటు మొక్కల మధ్య దాక్కుని ఉన్న గర్భిణీని గుర్తించామని పేర్కొన్నారు. తమతోపాటు ఆసుపత్రికి రావాలని కోరగా.. మహిళ నిరాకరించిందని ఆ తర్వాత కౌన్సిలింగ్ ఇచ్చినట్లు వివరించారు. అప్పటికే ఆమెకు పురిటి నొప్పులు రావడంతో అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించామని వెల్లడించారు. తరలించిన గంటలోపే ఆరోగ్యవంతమైన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

# సింగరేణి బోర్డు కీలక నిర్ణయం



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**
సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళుతుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

# ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తాం



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం వెంగళరావునగర్ డివిజన్‌లో రూ. 5.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వ హయాంలో పెండింగ్ పనులు అంటూ ఉండవని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు(%ఘుఝుశ్రీఝ చీఝుస్త్రవంఝుతీఝు =ఘుశీ%), అన్వేష్?రెడ్డి, ఓబెదుల్లా కొత్వాల్, కార్పొరేటర్లు దేదీప్య, సీఎన్ రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, కోడె సాంబశివరావు, కోటేశ్వరరావు, హనుమంతరావు యాదవ్, సురేఖ, జీహెచ్‌ఎంసీ జెడ్‌సీ హేమంత్, డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన దుండగులు

**మేకార్తి దినపత్రిక రంగారెడ్డి:**
తెలంగాణలో క్రైమ్ రేటు తక్కువగా ఉందని పోలీసు అధికారులు చెబుతున్నా నగరంలో నేరాలు మాత్రం ఆగడం లేదు. పోలీసులు ఎంత నిఘా పెట్టినా, భద్రతా చర్యలు చేపట్టినా నేరాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎక్కడో ఓ చోట అక్రమార్కులు తమ పనితనాన్ని చూపెడుతూనే ఉన్నారు. తాజాగా.. నగరంలోని శంకర్ పల్లి మున్సిపాలిటీలో మరోసారి అక్రమార్కులు రెచ్చిపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన స్టీల్ వ్యాపారిని బెదిరించి రూ.40లక్షలను దుండగులు లాకున్నారు. అయితే.. డబ్బుతో పారిపోతుండగా కొత్తపల్లి వద్ద దుండగుల వాహనం బోల్తాపడినట్లు పేర్కొన్నారు. దీంతో కొంత నగదు అక్కడే వదిలేసి పారిపోయినట్లు చెప్పారు. ఈ మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నట్లు వివరించారు. వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మారుతున్న ముఖచిత్రం నేపాల్

**మేకార్తి దిన పత్రిక** నేపాల్.

పశుపతినాథ్ ఆలయం పేరు వింటేనే భక్తి ఉప్పొంగే నేల అది.కానీ గత రెండు దశాబ్దాల్లో,ఆ దేశం నెమ్మదిగా ఒక కొత్త రూపాన్ని సంతరిం చుకుంటోంది. ఇది సహజమైన మార్పు కాదుబీ

బాహ్య శక్తుల ప్రణాళికాబద్ధమైన అజెండాతో ఈ పరిణామాలు జరుగుతున్నాయి. నేపాల్‌లోని మొత్తం 77 జిల్లాలు ఇప్పుడు మత మార్పిడి సంస్థల లక్ష్యంగా ఉన్నాయి.

విదేశీ శక్తుల కబంధ హస్తాల్లో ??

ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన నేపాల్‌లో ప్రజల నిరాశను తమకు అనుకూలంగా మార్చుకుంటూ, క్రైస్తవ మిషనరీలు, ఇస్లామిక్ సంస్థలు, అంతర్జాతీయ ఎన్జీఓలు తమ అజెండాలను వేగంగా అమలు చేస్తున్నాయి.

ముఖ్యంగా, అమెరికా నిధులతో పనిచేసే కొరియన్ మిషనరీలు తమ ప్రభావాన్ని తీవ్రంగా చూపుతున్నాయి. ఆశ్చర్యకరంగా, క్రైస్తవ మతంలోకి మారుతున్న వారిలో 27% మంది ఉన్నత తరగతి ధనిక హిందువులు.

ధనిక హిందువులను లక్ష్యంగా చేసుకుంటూ,

%ఖ-జూశీజూ% వంటి సాంస్కృతిక ఉచ్చు వలలను వేశారు. కేవలం సంగీతం మాత్రమే కాదు, ఈ కొరియన్ పాప్ సెలబ్రిటీలలో చాలామంది మతం మారిన క్రైస్తవులు కావడం యాదృచ్ఛికం కాదు.

కొరియాలో బౌద్ధమతాన్ని విలన్‌గా ప్రకటించినట్లే, నేపాల్‌లో కూడా బుద్ధుని జన్మస్థలాన్ని కొరియన్ మిషనరీలు లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం ఒక చిన్న విషయం కాదు. దీనిపై %దీదీజ% కూడా కథనాలు ప్రచురించింది.

మరోవైపు, సౌదీ, ఖతార్, మలేషియా వంటి దేశాలు ఉద్యోగాల పేరుతో పేద నేపాలి యువతను ఆకర్షించి, మెల్లగా ఇస్లాం వైపు నడిపిస్తున్నాయి.

టర్కీ, పాకిస్తాన్ నుండి వచ్చిన సంస్థలు మదరసాలు, మసీదులు నిర్మిస్తూ అక్కడ జిహాదీ వాతావరణాన్ని వ్యాపింపజేస్తున్నాయి.

అజెండాలతో కూడిన అభివృద్ధి ????

ఇక్కడే ఈ ప్రయత్నాలు ఆగట్లేదు.

అమెరికన్ నిధులతో నడిచే వందల ఎన్జీఓలు నాస్తికత్వాన్ని మాత్రమే కాకుండా, %వా+దీూ% అజెండాలను కూడా ప్రోత్సహిస్తున్నాయి.

గణాంకాలలో హిందూ జనాభా బలంగా ఉన్నట్లు కనిపించినా, వాస్తవానికి చాలామంది ఇళ్లలో క్రాస్‌లు, నమాజ్ టోపీలు, లేదా హిందూమతాన్ని ఎగతాళి చేసే పోస్టర్లు కనిపించడం సాధారణమైపోయింది.

2008లో నేపాల్ హిందూ రాజ్య హోదాను కోల్పోవడమేఈ పరిణామానికి ఆరంభం. అప్పటి నుండి మెల్లగా కానీ ఈ మార్పులు చోటుచేసు కుంటూనే ఉన్నాయి.

పశుపతినాథ్ ఆలయం ఒకప్పుడు రక్షణకు నిదర్శనంగా ఉండగా, నిన్న దానిని తగలబెట్టడానికి వెళ్ళిన సంఘటన ఈ మార్పు ఎంత తీవ్రంగా ఉందో తెలియజేస్తుంది. సైన్యం సకాలంలో వారిని అడ్డుకోగలిగింది.

భారత్‌కు ఒక హెచ్చరిక

నేపాల్‌లోని ఈ పరిణామాలు భారత్‌కు ఒక హెచ్చరిక. భారత్ పెద్ద దేశం కావడం వలన ఒక్కసారిగా బలహీనపరచడం సాధ్యం కాదు. కానీ ఇక్కడ కూడా కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాలు ఇప్పటికే మతమార్పిడి, వామపక్ష-మిషనరీ అజెండాలతో ప్రభావితమైపోతున్నాయి.

వారు వేర్వేరుగా ఉన్నట్లు కనిపించినానాస్తికులు (నక్సల్స్), మిషనరీలు (క్రూసేడర్లు), జిహాదీలు వీరందరి లక్ష్యం ఒక్కటే: సనాతన హిందూ సంస్కృతిపై దాడి.

చైనాను చాలామంది అతిగా అంచనా వేస్తున్నారు. సోవియట్ యుగంలోని%ఖ+దీ% లాగా దానికు అంత శక్తి లేదు. ఆర్థిక బలం మాత్రమే దాని ఆయుధం. అమెరికా వద్ద ఉన్న వందల సైనిక స్థావరాల ముందు చూస్తే, చైనా ప్రభావం పరిమితమే అని స్పష్టమవుతుంది.

తుది ఆలోచన ??

నేపాల్ చిన్న దేశం కావడం వల్ల ఈ పరిణామాలు తీవ్రంగా జరుగుతున్నాయి. భారత్ పెద్దది కావడం వల్ల కొంత సమయం పడుతుంది. అయినప్పటికీ, అక్కడ జరుగుతున్న పరిణామాలు మనకు ఒక హెచ్చరికగా నిలుస్తాయి.

మన సంప్రదాయాన్ని కాపాడకపోతే, మనం కూడా అదే దారిలో నడవాల్సి వస్తుంది. ఇది మనకు ఒక హెచ్చరిక.

# సిఎస్ ర్ మోడీ గిఫ్ట్ కానుకగా బండి సంజయ్ బర్త్డే సందర్భంగా

## విద్యార్థులకు 85 సైకిళ్లు పంపిణీ చేసిన రాడ్డబోయిన గోపి



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల.జిల్లాముస్తాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రోడబోయిన గోపి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ గారు ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం. అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాజి రెడ్డి మరియు ఎస్ఐ గణేష్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు గోపి మరియు మహేశ్వరి బిజెపి సీనియర్ నాయకులు మీసా శంకర్ వంతడుపుల సుధాకర్ సందేవేని రాజు పప్పుల శ్రీకాంత్ కోలా కృష్ణ చిగురు వెంకన్న రమేష్ మహేందర్ మహిళా నాయకురాలు పద్మ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా

**మేకర్తి దిన పత్రిక సెప్టెంబర్ గంభీరావుపేట**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 30 సైకిల్ పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గ ఈ.కార్యక్రమంలో ఎం ఈ ఓ గంగారం హెచ్ఎం సమ్మయ్య మండల అధ్యక్షులు కోడె రమేష్ మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు విగ్నేష్ మరియు మలేష్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ రాజి రెడ్డి నాగరాజు ఎలేందర్ వంతడుపుల సుధాకర్ సందేవేని రాజు మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలి



**మేకార్తి దిన పత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**


రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గ్రామపంచాయతీ కార్మికులు కుటుంబాలు ను వస్తువులు ఉంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ప్రతినెల చెల్లించకుండా కార్మికుల కుటుంబాల్ని పస్తులనుంచుతూన్నారు గత ఎన్నికల సమయంలో పంచాయతీ కార్మికుల సమ్మెటేంట్ల వద్దకు వచ్చి అప్పటి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచుతాం పర్మినెంట్ చేస్తాం కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా చెల్లిస్తాం 10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల వరకు హెల్త్ కార్డులు అందిస్తామని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి పాత కేటగిరీలు కొనసాగిస్తామని గ్రామపంచాయతీ నుంచి వేతనాలు కాకుండా ప్రత్యేక గ్రాండ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిస్తామని అర్హులైన వారికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా అవకాశం కల్పిస్తామని హామీలు ఇచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కనీసం ప్రతినెల వేతనాలు చెల్లించకుండా కార్మికుల కుటుంబాలను పస్తులుంచుతున్నారు దళిత బిడ్డ వ్యక్తి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకుంది అని కార్మికులు సంబరాలు చేసుకున్నారు కానీ కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పంచాయతీ కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా తెలంగాణలోని అతి పెద్ద పండుగ బతుకమ్మ దసరా పండుగకు ముందు వేతనాలు చెల్లించకుండా అధికారులను వేతనాలు అడిగితే వేతనలా గురించి మాట్లాడొద్దు వేతనాలు వచ్చినా రాకున్నా పనులు మాత్రం చేయాలని మండల స్థాయి అధికారుల నుండి గ్రామస్థాయి పంచాయతీ కార్యదర్శుల వరకు వేధింపులకు గురిచేస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఈరోజు ముస్తాబాద్ పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద ముస్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగింది ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి ఈనెల 25 లోపు పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే ఈ నెల 26వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళు_తున్నామని జిల్లాలోని 12 మండలాల ఎంపీడీవో కార్యాలయాల ముందు రిలే నిరాహార దీక్షలకు దిగుతామని తెలపడం జరిగింది బతుకమ్మ పండుగ ముందు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనియెడల తదుపరి జరుగు పరిణామాలకు ప్రభుత్వం అధికారులు బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నము ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు లోకిని శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి పల్లటి బాబు, జల్లి లక్ష్మణ్, బడుగు బిక్షపతి, రాజు స్వరూప మురాయిపల్లి దేవరాజు మెరుగు లక్ష్మి గోపాలరావుపల్లి రాజు అన్ని గ్రామాల కార్మికులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి





**మేకర్తి దిన పత్రిక సెప్టెంబర్ తంగళ్ళపల్లి**

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు,మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు



# పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరి :జిల్లా కలెక్టర్





మేకార్తి దినపత్రిక
సెప్టెంబర్ -కోనరావుపేట్

యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురా వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దా ల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు.మండలానికి మొత్తం ఎన్ని బస్తాలయూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.

## ముస్తాబాద్ నుండి శబరిమల వరకు

# మహా పాదయాత్రలో భాగంగా స్వాములకు అన్నదాన అల్పాహారం


మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్

ఈరోజు పెనుగొండ సమీపంలో పాదయాత్ర స్వాములకు అన్నదాన కార్యక్రమం మరియు అల్పాహారం ఏర్పాటుచేసిన ఏళ్ల ప్రియాంక రామ్ రెడ్డి దంపతులకు ప్రత్యేక ధన్యవాదములు. సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటు యువతకి మార్గదర్శకంగా వుండే సింగపూర్ ఎన్నారై రాంరెడ్డి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని , అయ్యప్ప ఆశీస్సులు వుండాలనిలి కోరుకుంటున్నాం ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.



# జాతీయం

## వైష్ణోదేవి యాత్ర ప్రారంభం



**మేకార్తి దినపత్రిక శ్రీనగర్:**

భారీ వర్షాలు, వాతావరణ ప్రతికూలతలతో సస్పెండ్ అయిన మాతా వైష్ణోదేవి యాత్ర ఈనెల 14 నుంచి తిరిగి ప్రారంభమవుతోంది. రియాసీ జిల్లాలోని ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయాన్ని దర్శించేందుకు భక్తులు చేపట్టిన యాత్ర క్లౌడ్‌బరస్ట్‌లు, కొండచ౯రియలు విరిగిపడుతుండటంతో 19 రోజులుగా తాత్కాలికంగా నిలిచిపోయింది.

కాగా, వాతావరణ అనుకూలతను పరిగణనలోకి తీసుకుని ఈనెల 14వ తేదీ ఆదివారం నుంచి యాత్ర తిరిగి ప్రారంభమవుతుందని శ్రీ మాతా వైష్ణోదేవి ఆలయ బోర్డు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. యాత్ర వివరాలు, బుకింగ్స్ కోసం చూడాలని కోరింది.

యాత్రామార్గంలో విషాదం

త్రికూట హిల్స్‌పై ఆగస్టు 26న భారీగా కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో 36 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయ యంత్రాంగ యాత్రను తాత్కాలికంగా నిలిపివేసింది. అప్పట్నించి ఈ మార్గాన్ని మూసేశారు. దీంతో వేలాది మంది భక్తులు కట్రా పట్టణంలో నిలిచిపోయాడు. యాత్ర పునః ప్రారంభం కోసం ఎదురుచూస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ బోర్డు

యాత్రికుల కోసం అవసరమైన ఏర్పాట్లను ఆలయ బోర్డు చేపట్టింది. తాజా సమాచారం, బుకింగ్? కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరింది. కొద్దిరోజులుగా జమ్మూ ప్రాంతంలో వాతావరణం మెరుగుపడింది. యాత్రామార్గంలో మరమ్మతు పనులు దాదాపు పూర్తయ్యాయి. ప్రతి సంవత్సరం దుర్గామాత అవతారంగా భావించే వైష్ణోదేవిని లక్షలాది మంది భక్తులు దర్శించుకుంటారు.

## రాజీనామా తర్వాత తొలిసారి

### కనిపించిన జగదీప్ ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ , మేకార్తి దినపత్రిక :**

మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు పబ్లిక్‌లో కనిపించారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారంనాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేయగా, ఆ కార్యక్రమానికి ధన్‌ఖడ్ తన భార్యతో కలిపి విచ్చేశారు. రాజీనామా అనంతరం ఆయన బయట ప్రపంచానికి కనిపించడం ఇదే మొదటిసారి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు సహా ఆహ్వానితుల జాబితాలో ధన్‌ఖడ్ ఉన్నారు. సీపీ రాధాకృష్ణన్‌కు దగ్గరలో వెంకయ్యానాయుడు సీటు పక్కనే ధన్‌ఖడ్ కూర్చుని వారితో సంభాషించడం కనిపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు రాక సందర్భంగా ఆయన నవ్వుతూ గ్రీట్ చేశారు. కొత్త ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి మాజీ ఉప రాష్ట్రపతులను ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తోంది. ధన్‌ఖడ్ గత జూలై మొదట్లో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తవించారు. అప్పటి నుంచి ఆయన పబ్లిక్‌కు దూరంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ముందు ఆయన తన అధికారిక బంగ్లా ఖాళీ చేసి ఫాంహౌస్‌కు వెళ్లిపాయారు. ప్రస్తుతం ఆయనకు ఢిల్లీలోని డాక్టర్ ఏపీజీ అబ్దుల్ కలాం రోడ్డులో టైప్-8 బంగ్లా కేటాయించారు: మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు పబ్లిక్‌లో కనిపించారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారంనాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేయగా, ఆ కార్యక్రమానికి ధన్‌ఖడ్ తన భార్యతో కలిపి విచ్చేశారు. రాజీనామా అనంతరం ఆయన బయట ప్రపంచానికి కనిపించడం ఇదే మొదటిసారి. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు సహా ఆహ్వానితుల జాబితాలో ధన్‌ఖడ్ ఉన్నారు. సీపీ రాధాకృష్ణన్‌కు దగ్గరలో వెంకయ్యానాయుడు సీటు పక్కనే ధన్‌ఖడ్ కూర్చుని వారితో సంభాషించడం కనిపించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సహా పలువురు ప్రముఖులు రాక సందర్భంగా ఆయన నవ్వుతూ గ్రీట్ చేశారు. కొత్త ఉప రాష్ట్రపతి ప్రమాణస్వీకారానికి మాజీ ఉప రాష్ట్రపతులను ఆహ్వానించడం సంప్రదాయంగా వస్తోంది. ధన్‌ఖడ్ గత జూలై మొదట్లో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తవించారు. అప్పటి నుంచి ఆయన పబ్లిక్‌కు దూరంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ముందు ఆయన తన అధికారిక బంగ్లా ఖాళీ చేసి ఫాంహౌస్‌కు వెళ్లిపాయారు. ప్రస్తుతం ఆయనకు ఢిల్లీలోని డాక్టర్ ఏపీజీ అబ్దుల్ కలాం రోడ్డులో టైప్-8 బంగ్లా కేటాయించారు

## ట్రంప్ సుంకాలతో తీవ్ర ప్రభావం

**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై తీవ్ర ప్రభావం పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ అన్నారు. ఇప్పటికే భారతీయులు అనేక మంది తమ ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడేం చేస్తారో తెలియని వ్యక్తి అని విమర్శించారు. సంప్రదాయక దౌత్య విధానాలను ఆయన గౌరవించట్లేదని అన్నారు. క్రెడాయ్ ఏర్పాటు చేసిన ఓ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కామెంట్స్ చేశారు

%భారత వస్తువులపై 25 శాతం సుంకం విధించిన అమెరికా ఆ తరువాత అదనంగా 25 శాతం పెనాల్టీనీ విధించిన విషయం తెలిసిందే. దీంతో, భారత్‌పై మొత్తం సుంకాల భారం 50 శాతానికి పెరిగింది. అయితే, సుంకాల ఎఫెక్ట్‌ను తట్టుకునేం దుకు భారత్ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. సూరత్‌లోని వజ్రాలు, నగల సంస్థల్లో ఇప్పటికే 1.35 లక్షల మంది తమ ఉద్యోగాలు కోల్పోయారని తెలిపారు. మత్స్యరంగం, తయారీ రంగంలో కూడా ఉద్యోగాల కోతలు ఉంటాయని పేర్కొన్నారు ట్రంప్ మనసు ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేము. ఇంతటి అపారమైన స్వేచ్ఛను అమెరికా వ్యవస్థలు అధ్యక్షుడికి ఇస్తాయి. ట్రంప్‌కు ముందు సుమారు 45 మంది అధ్యక్షులు అమెరికాలో పాలన సాగించారు. కానీ శ్వేత సౌధం నుంచి ఇలాంటి తీరును ఇప్పటివరకూ ఎవ్వరూ ఊహించలేదు. ఏరకంగా చూసినా ట్రంప్‌ది అసాధారణ తీరే. నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నట్టు అంతర్జాతీయ నేతలు బహిరంగంగా చెప్పడం మనం ఇప్పటివరకూ ఎన్నడైనా చూశామా? మిగతా దేశాలన్నీ నేను చెప్పినట్టల్లా నడుచుకుంటాయని ఏ దేశాధినేతైనా అనడం ఎప్పుడైనా విన్నామా? భారత్, రష్యా దేశాలవి మృత ఆర్థిక వ్యవస్థలని ఏ ప్రపంచ నేత అయినా అనగా విన్నామా? కాబట్టి, ట్రంప్ కాస్త అసాధారణ వ్యక్తే' అని అన్నారు

## నేపాల్ తరహా నిరసనలు ఇక్కడా చూడాల్సి వస్తుంది



**మేకార్తి దినపత్రిక లక్నో:**

సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ భారత ఎన్నికల కమిషన్ తీరుపై విరుచుకుపడ్డారు. 'ఓట్ చోరీ'పై భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ సాయపడుతోందని, ఇలాంటి పద్ధతులను ఎన్నికల సంఘం మానుకోకుంటే నేపాల్ తరహా నిరసనలను దేశం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఎక్కడా ఓట్ల చోరీ జరక్కుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉంది. ఓట్ల చోరీతో గెలవలేమని అనుకున్న ప్పుడు వాళ్లు రివాల్వర్ పవర్‌తో ఓటును ఆపే ప్రయత్నం చేస్తారనే విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితే తలెత్తితే మన పొరుగున ఉన్న నేపాల్‌లో జరిగినట్టే ప్రజలు రోడ్లపైకి వచ్చేందు కు అవకాశాలు ఉంటాయి' అని అఖిలేష్ అన్నారు. రాంపూర్ ఎన్నికల్లో ఏమి జరిగిందో అందరి కీ తెలుసునని తప్పుడు విధానాలు, ఓట్ ఫ్రాడ్‌తో రాంపూర్ ఎన్నికలను కైవసం చేసుకున్నారని మండిపడ్డారు. అలాగే మీరాపూర్ ఎన్నికల్లోనూ అదే జరిగిందని ఆరోపించారు. అయోధ్య ఎన్నికల్లో మంత్రి సహాయకుడు పట్టుబడ్డాడని అన్నారు. మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానంపైనా అఖిలేష్ విమర్శలు చేశారు. ఆయన విదేశాంగ విధానం చాలా సంద౯ర్భాల్లో విజయవంతం కాలేదని అన్నారు. అయితే భారతదేశ సరిహద్దులు, పొరుగుదేశాల్లో శాంతి నెలకొనేలా కేంద్రం చూడాలని కోరారు. కొత్తలుక్‌లో అఖిలేష్‌మీడియా సమావేశం లో అఖిలేష్ కొత్త లుక్‌లో కనిపించారు. సిక్కు తలపాగా ధరించారు. ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సిక్కులకు తగిన గౌరవం దక్కేలా చూస్తామని చెప్పారు.

## టేకాఫ్ సమయంలో ఊడిపోయిన

### స్పైస్ జెట్ విమాన చక్రం




**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

టేకాఫ్ సమయంలో ఓస్పైస్ జెట్ విమాన చక్రం ఊడిపోయిన ఘటన గుజరాత్‌లో తాజాగా చోటుచేసు కుంది. కండ్లా ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం 75 మంది ప్రయాణికులతో స్పైస్ జెట్ క్యూ-400 విమానం బయలుదేరిన సమయంలో ఈ ఘటన జరిగింది విమానానికి ఉన్న చక్రాల్లో ఒకటి ఊడిపోయిం ది. విమానం కుడివైపునున్న రెండు చక్రాల్లో ఒకటి ఊడి కిందపడినట్టు సమాచారం.

%అయితే, విమానం యథాతథంగా ప్రయాణం కొనసాగించి ముంబైలో ల్యాండయ్యింది. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం ముంబై ఎయిర్ పోర్టులో హైఅలర్ట్ ప్రకటించారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ క్రమంలో విమానం ముంబైలో సురక్షితంగా ల్యాండయ్యింది. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని స్పైస్ జెట్ ప్రతినిధి తెలిపారు. ఇక ఊడిపోయిన చక్రాన్ని కండ్లా ఎయిర్‌పోర్టు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా, 2023లో సరిగ్గా ఇలాంటి ఘటన కొచ్చి ఎయిర్ పోర్టులో చోటుచేసుకుంది. స్పైస్ జెట్‌కు చెందిన ఓ విమానం దుబాయ్ నుంచి బయలుదేరి కొచ్చిలో ల్యాండింగ్ అవుతున్న సమయం లో టైర్ బరస్ట్ అయ్యింది. ఈ ఘటనలో విమానం సురక్షితంగా ల్యాండవడంతో ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి అపాయం కలగలేదు.

## కర్ణాటకలో మళ్లీ కొత్తగా కులగణన



**మేకార్తి దినపత్రిక బెంగళూరు:**

కర్ణాటక రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారంనాడు ప్రకటించారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7వ తేదీ మధ్య చేపట్టనున్న ఈ కులగణనకు రూ.420 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కులగణనలో 60 ప్రశ్నలు ఉంటాయని, ఈ ప్రక్రియ మొత్తం పూర్తి శాస్త్రీయంగా నిర్వహించనున్నామని సీఎం తెలిపారు.

రాష్ట్రంలో సామాజిక, విద్యావిషయక సర్వేను వెనుకబడిన తరగతుల కర్ణాటక రాష్ట్ర కమిషన్ ఈనెల 22 నుంచి అక్టోబర్ 7 వరకూ చేపట్టనుంది. కమిషన్ చైర్మన్ కాంతారాజ్ 2015లో నివేదిక సమర్పించారు. నివేదిక సమర్పించి పదేళ్లయినందున కొత్త సర్వే జరపాలనే నిర్ణయం తీసుకున్నాం. ఇప్పుడు ఆ పనిని శాశ్వత వెనుకబడిన తరగతుల కమిషన్ చేపట్టనుంది' అని సిద్ధరామయ్య సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు.

రూ.420 కోట్లు కేటాయింపు

కర్ణాటకలోని 7 కోట్ల ప్రజానీకం సామాజిక, విద్యాస్థితిని ఈ సర్వే తెలయజేయనుందని మీడియాతో మాట్లాడుతూ సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఇందుకోసం 1,75,000 మంది టీచర్లు పనిచేస్తారని, ఒక్కొక్కరికి రూ.20,000 వరకూ పారితోషిక అందుతుందని తెప్పారు. ఇది ఖర్చుతో కూడిన పని అని, మొత్తంగా రూ.420 కోట్లు ఈ ప్రక్రియ కోసం కేటాయించామని, అవసరమైతే మరిన్ని అదనపు నిధులను కేటాయిస్తామని చెప్పారు.

కర్ణాటకలో 2015లో నిర్వహించిన కులగణన సర్వేను పక్కకుపెట్టి కొత్తగా సర్వే జరపాలని గత జూన్ 12న రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 2015 కులగణన, ఆర్థిక సమాజిక సమీక్షపై రూపొందించిన నివేదికను కర్ణాటక సర్కార్ గతంలో ఆమోదించింది. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం, పలువర్గాల నుంచి ఆందోళనలు రావడం, కాంగ్రెస్ అధిష్ఠానం సైతం మళ్లీ కులగణన చేపట్టాలని సూచించడంతో కర్ణాటక ప్రభుత్వం మరోసారి కులగణన చేపడుతున్నట్టు ప్రకటించింది.

# అంతర్జాతీయం

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల




**మేకార్తి దినపత్రిక కాఠ్మండూ:**

నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి శుక్రవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్ష భవనం శీతల్ నివాస్‌లో అధ్యక్షుడు రాంచంద్ర పాడెల్‌ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. దీంతో దేశ తొలి మహిళా ప్రధాని క్రెడిట౯ను ఆమె దక్కించుకున్నారు. 73 ఏళ్ల సుశీల కర్కిని తాత్కాలిక సారథిగా 'జన్ జీ' ఉద్యమకారులు ఎంపిక చేశారు. నేపాల్ ఆర్మీ,అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్‌తో 'జన్ జీ' ప్రతినిధులు సుదీర్ఘ చర్చలు జరిపారు. పార్లమెంటును రద్దు చేసి కర్కిని తాత్కాలిక ప్రధానిగా నియమించాలంటూ 'జన్ జీ' ప్రతినిధులు డిమాండ్ చేయడంతో ఎట్టకేలకు ఈ ప్రతిపాదనకు అంతా అంగీకారం తెలిపారు. దీంతో నేపాల్ పార్లమెంటును రద్దు చేశారు. ఆ వెనువెంటనే సుశీల కర్కి తాత్కాలిక పభుత్వ అధిపతిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆరు నెలల నుంచి ఏడాది లోపు పార్లమెంటుకు ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. నేపాల్‌లో కొద్దిరోజులుగా జెన్‌జీ నిరనసలు ఉవ్వెత్తున ఎగసిపడటం, పెద్దఎత్తున అల్లర్లు, దహనకాండం, హింస చోటుచేసుకోవడం, ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా చేసి వెళ్లిపోవడం వంటి తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో దేశ తొలి మహిళా చీఫ్ జస్టిస్,భారత్‌లోని బనారస్ హిందూ వర్సిటీ పాత విద్యార్థి అయిన సుశీల కర్కికి తాత్కాలిక ప్రధాని పదవి దక్కడం విశేషం.

అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని తత్వం

కర్కి 1952 జూన్ 7న బిరాట్‌నగర్‌లో జన్మించారు. 1971లో బిరాట్‌నగర్‌లోనే అడ్వకేట్‌గా లీగల్ కెరీర్ ప్రారంభించారు. క్రమంగా పలు పదోన్నతులు పొందుతూ 2009లో సుప్రీం కోర్టు జడ్జి అయ్యారు. 2016లో నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా చరిత్ర సృష్టించారు. అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని ధోరణి ప్రదర్శిస్తారనే గుర్తింపును పొందారు. వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్శిటీలో పొలిటికల్ సైన్సెస్‌లో ఆమె మాస్టర్ డిగ్రీ పొందారు. నేపాల్‌లోని త్రిభువన్ యూనివర్శిటీలో న్యాయశాస్త్ర పట్టా (బ్యాటిలర్ డిగ్రీ) పొందారు. అవినీతి ఆరోపణలపై మంత్రి జయప్రకాష్ గుప్తాను దోషిగా నిర్ధారించి జైలుకు పంపిన చరిత్ర ఆమెది. తాజా ఉద్యమంలోనూ కర్కి పాల్గొన్నారు

## ఉక్రెయిన్‌తో చర్చలు నిలిచిపోయినట్టే



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ఎలాగైనా ఆపుతానంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురుదెబ్బ తిగిలింది. ఉక్రెయిన్‌తో శాంతి స్థాపన చర్చలు ప్రస్తుతానికి నిలిచిపోయినట్టే అని రష్యా తాజాగా కీలక ప్రకటన చేసింది. చర్చలకు ఐరోపా దేశాల తీరు అడ్డంకిగా మారిందని ఆరోపించిన రష్యా.. తానైతే చర్చలకు ఇప్పటికీ సిద్ధమేనని పేర్కొంది. ఈ మేరకు రష్యా ప్రభుత్వ ప్రతినిధి మీడియాకు తెలిపారు. 'చర్చలకు ద్వారాలన్నీ తెరిచే ఉన్నాయి. పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. ఇరు వర్గాలు నిత్యం ఒకరికొకరు అందుబాటులో ఉండొచ్చు. అయితే, ప్రస్తుతానికి మాత్రం చర్చలు నిలిచిపోయినట్టే. శాంతి చర్చల కోసం రష్యా ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కానీ ఐరోపా వారు అడ్డంకులు సృష్టిస్తున్నారనేది వాస్తవం ' అని రష్యా ప్రతినిధి పేర్కొన్నారు ఇటీవలి షాంఘాయ్ సహకార సదస్సు సందర్భంగా పుతిన్.. ఉక్రెయిన్‌తో యుద్ధం గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. చర్చల ద్వారా యుద్ధాన్ని ముగించేందుకు ఇప్పటికీ అవకాశం ఉందని పుతిన్ పేర్కొన్నారు. కాస్త ఇంగిత జ్ఞానంతో ఆలోచిం చాలని సూచించారు. అయితే, అవసరమైతే ఆయుధ ప్రయోగంతో కూడా యుద్ధాన్ని ముగిస్తామని కూడా హెచ్చరిం చారు. శాంతి స్థాపన దిశగా తనకు ఆశావాహ సంకేతాలు కనిపిస్తు న్నాయని, యుద్ధం ముగించేందుకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారని కూడా కితాబునిచ్చారు మాస్కోలో ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్‌స్కీతో సమావేశం అయ్యేందుకు కూడా తాను సిద్ధమేనని అన్నారు. ఈ నేపథ్యంలోచర్చలకు బ్రేకులు పడ్డట్టు రష్యా ప్రకటించడం సంచలనంగా మారింది.

## కిర్క్ హత్య.. పోలీసుల కస్టడీలో అనుమానితుడు



**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. సంప్రదాయ వాది, హక్కుల కార్యకర్త చార్లీ కిర్క్ హత్య కేసులో అనుమానితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. 'అతడు దొరికాడు' అని ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. అనుమానితుడికి తెలిసిన వ్యక్తే అతడి వివరాలను పోలీసులకు అందించాడని అన్నారు. అయితే, నిందితుడి పేరు, ఇతర వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఇక కిర్క్ అంత్యక్రియలకు కూడా తాను హాజరవుతానని చెప్పారు రచయిత, పాడ్‌క్యాస్ట్ నిర్వాహకుడు, సంప్రదాయ వాద స్టూడెంట్ గ్రూపు టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ వ్యవస్థాపకుడైన చార్లీని బుధవారం ఓ వ్యక్తి హైపవర్డ్ రైఫిల్‌తో 100 మీటర్ల దూరం నుంచి కాల్చి హత్య చేసిన విషయం తెలిసిందే. సీసీటీవీ ఫుటేజీ ద్వారా ఓ అనుమానితుడి ఫొటోను సేకరించిన పోలీసులు అతడి కోసం దేశవ్యాప్తంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇటీవలే ఎఫ్‌బీఐ అతడి ఫొటోలను కూడా ప్రజలకు విడుదల చేసింది. అతడి జాడ చెప్పిన వారికి లక్ష డాలర్ల నజరానాను కూడా అధికారులు ప్రకటించారు. కిర్క్ హత్యను డెమొక్రాట్లు, రిపబ్లికన్లూ ఇద్దరూ ఖండించారు. వివిధ దేశాల ప్రభుత్వాలు కూడా ఈ దారుణాన్ని నిరసించాయి. ఇక అమెరికా అత్యున్నత పౌరపురస్కారం ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్‌ను అమెరికా అధ్యక్షుడు కిర్క్‌కు ప్రకటించారు. ట్రంప్‌కు ముఖ్య సన్నిహితుల్లో ఒకడైన కిర్క్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

